# నూతన భవనంలోకి తంగళ్ళపల్లి తహసీల్దార్ కార్యాలయం

ప్రారంభించిన జిల్లా కలెక్టర్



2




## 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ టీకా తప్పనిసరి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉపాధికారి డా. శ్రీనివాస్**



# డీలిమిటేషన్, మహిళా బిల్లుపై మేధావులు మౌనం వీడాలి




## కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ బ్యూరో ఏప్రిల్ 20( ప్రజాజ్యోతి )**

డీలిమిటేషన్,మహిళా రిజర్వేషన్ బిల్లులపై మేధావులు తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తం చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మేధావుల మౌనం సమాజానికి అరిష్టమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కరీంనగర్‌లోని శుభమంగళ కన్వెన్షన్‌లో నిర్వహించిన "మేధావుల సదస్సు"లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, సమాజంలో జరిగే మంచి చెడులపై స్పందించడం మేధావుల బాధ్యత అని అన్నారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ వంటి కీలక అంశాలపై మేధావి వర్గం మౌనం వహించడం సరైనది కాదని స్పష్టం చేశారు.డీలిమిటేషన్,

2

## వైభవంగా శ్రీ రాజ రాజేశ్వర ఆలయానికి భూమి పూజ



**ఎండపల్లి, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి),**

మండలంలోని రాజారాంపల్లి లో శ్రీ రాజ రాజేశ్వర ఆలయ నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేశారు. ఆలయ కమిటీ, ప్రముఖులు, ముఖ్య నాయకుల సమక్షంలో ఆగమ పండితులు తిరుమల తిరుపతి దేవస్థాన ఉత్తీర్ణ

2

## లిఫ్ట్ ఇచ్చి మోసం వృద్ధ మహిళపై దాడి, బంగారు పుస్తెలు దోపిడి

**ఎస్ఐ సిహెచ్ గణేష్**

**ముస్తాబాద్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి ):**ముస్తాబాద్ పరిసరాల్లో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఆవునూర్ గ్రామానికి చెందిన పొన్నాల యాదవ (65) తన కూతురు ఇంటి నుండి తిరిగి స్వగ్రామానికి వస్తున్న సమయంలో ఈ సంఘటన జరిగింది.

10

## వేకుర్తిలో దేవాలయం పాఠశాల వివాదం

హనుమాన్ స్వాములకు అడ్డంకులు

భక్తుల్లో ఆందోళన

2



## డీలిమిటేషన్, మహిళా బిల్లుపై
# మేధావులు మౌనం వీడాలి

(మొదటి పేజీ తరువాయి)

మహిళా బిల్లులు అమలైతే మహిళలకు మరియు సమాజానికి మేలు జరుగుతుందని భావిస్తే, వాటి ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అట్టడుగు వర్గాలకు ఆర్థిక, సామాజిక సమానత్వంతో పాటు రాజకీయ హక్కులు కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు ఉన్నాయని తెలిపారు.అంబేద్కర్ ఆలోచనల్లోనే మహిళా హక్కులు, రిజర్వేషన్లకు ప్రాధాన్యం ఉందని గుర్తుచేసిన ఆయన, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వాటిని అమలు చేయడానికి కృషి చేస్తోందని చెప్పారు. అయితే, ఈ బిల్లులను కాంగ్రెస్ కూటమి అడ్డుకుంటోందని ఆరోపించారు.పెరిగిన జనాభాను దృష్టిలో ఉంచుకుని పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను పెంచాల్సిన అవసరం ఉందని, డీలిమిటేషన్ ద్వారా ప్రజాప్రతినిధుల సంఖ్య పెరిగి కొత్త వారికి అవకాశాలు లభిస్తాయని వివరించారు.మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించడం ద్వారా కాంగ్రెస్ మహిళలకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. కొంతమంది ప్రముఖ మహిళా నాయకులకు మాత్రమే పదవులు ఇస్తే సరిపోదని, సాధారణ మహిళలకు కూడా చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ టీకా తప్పనిసరి

**కొడిమ్యాల, ఏప్రిల్ 20,(ప్రజాజ్యోతి):**

14 సంవత్సరాలు నిండిన ప్రతి బాలిక హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా తప్పనిసరిగా వేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉపాధికారి డా. శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ టీకాపై అవగాహనతో పాటు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 14 సంవత్సరాలు నిండిన ప్రతి బాలిక తప్పనిసరిగా ఈ టీకా వేయించుకోవాలని, పదో తరగతి పరీక్షలు పూర్తైన నేపథ్యంలో విద్యార్థినులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. హ్యూమన్ పాపిలోమా వైరస్ వల్ల వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో ఈ టీకా కీలకమని తెలిపారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ నరేష్, డాక్టర్ పరమేశ్వరి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# నూతన భవనంలోకి తంగళ్ళపల్లి తహసీల్దార్ కార్యాలయం

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయాని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. విస్తృత సదుపాయాలతో ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తంగళ్ళపల్లి తహసీల్దార్ కార్యాలయానికి కేటాయించిన నూతన భవనాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గడ్డం స్వరూప రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పాత భవనంలో కొనసాగుతున్న కార్యాలయాన్ని విశాలమైన,ఆధునిక సదుపాయాలతో కూడిన



నూతన భవనంలోకి మార్చడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ కార్యాలయాలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు అందించే ప్రతి సేవలో పారదర్శకత ఉండాలని,ఫైళ్లను ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా,సమయపాలనతో సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విస్తృత స్థలంతో ,సౌకర్యవంతమైన వాతావరణంతో ఈ నూతన కార్యాలయం ద్వారా ప్రజలు సులభంగా తమ పనులను పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. కార్యాలయ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి,ప్రజలకు సకాలంలో సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని పెంపొందించే విధంగా ప్రతి అధికారి పని చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నర్సింగం,తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు,ఎంపీడీఓ లక్ష్మీనారాయణ,వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## టేకుర్తిలో దేవాలయం
# పాఠశాల వివాదం



**ఇల్లందకుంట, ఏప్రిల్20 ( ప్రజాజ్యోతి ):**

ఇల్లందకుంట మండలం టేకుర్తి గ్రామంలో పురాతన ఆంజనేయస్వామి దేవాలయం, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలపై వివాదం చెలరేగి స్థానికంగా ఉద్రిక్తతలకు దారి తీసింది.

గ్రామస్తుల వివరాల ప్రకారం.. ఆంజనేయస్వామి ఆలయం వద్ద హనుమాన్ స్వాములు గత కొన్ని ఏళ్లుగా మాలలు ధరించి పూజలు నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా తాత్కాలికంగా కుటీరాన్ని ఏర్పాటు చేసుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. జమ్మికుంట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు రాం రాజయ్య ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని, పాఠశాల ఆవరణలో స్వాములు ఉండకూడదని హెచ్చరించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్వాములు ఖాళీ చేయకుంటే అవసరమైతే తాళం వేస్తానని, అక్కడ కొనసాగితే ఇతర మతాలకు సంబంధించిన నిర్మాణాలు జరుగుతాయని వ్యాఖ్యానించినట్లు స్వాములు చెబుతున్నారు. ఈ వ్యాఖ్యలతో భక్తుల్లో ఆందోళన నెలకొంది. తమకు ఏళ్లుగా కొనసాగుతున్న మతాచారాలను అడ్డుకోవడం అన్యాయమని హనుమాన్ స్వాములు వాపోతున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుమతి కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సంప్రదాయ కార్యక్రమాలను అడ్డుకోవడం సరైంది కాదని మరికొందరు అంటున్నారు. చట్టపరంగా బెదిరింపులు, మతపరమైన భావాలను దెబ్బతీయడం వంటి అంశాలు సీరియస్‌గా పరిగణించబడే అవకాశం ఉన్నందున, బాధితులు పోలీసులను ఆశ్రయించే అవకాశం ఉంది. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడేందుకు, అన్ని వర్గాల భావాలను గౌరవిస్తూ సమస్యకు పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, నిజానిజాలు తెలుసుకుని తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# వైభవంగా శ్రీ రాజ రాజేశ్వర ఆలయానికి భూమి పూజ

(మొదటి పేజీ తరువాయి)

పండితులు, శ్రీ బ్రహ్మశ్రీ ఈదుల వాడ వినయ్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోకంగా ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయాల నిర్మాణంతోనే ఆధ్యాత్మిక, భక్తిభావం పెరుగుతుందన్నారు. దైవచింతన మనిషిని సన్మార్గంలో నడిపిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, సభ్యులు గ్రామ సర్పంచ్ సంఘ రమేష్, ఏలేటి శైలేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మెరుగు జానీ,పోడేటి సతీష్ ,గాజుల లక్ష్మణ్ లక్ష్మణ్ ,సోమిశెట్టి రమేష్, గ్రామస్తులు ,భక్తుల మధ్య శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం భూమి పూజ కార్యక్రమం భక్తుల హర్ష ద్వానాల మధ్య కన్నుల పండగగా జరిగింది, కాగా భూమి పూజ ప్రారంభించడమే తరువాయి, ఆ దేవుని దీవెనలతో ఆలయానికి దాతల నుండి వేద రూపాయలలో విరాళాలు రావడం , భక్తుల్ని తన్మయానికి గురిచేస్తుంది అలాగే మద్దుల గోపాల్ రెడ్డి దేవాలయ నిర్మాణానికి ఒక లక్ష రూపాయల విరాళం అలాగే నల్ల మనోహర్ రెడ్డి రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు ఐదు లక్షల రూపాయలు దేవాలయ నిర్మాణం గ్రానైట్ కొరకు,అలాగే ఇరుకుల్ల సంతోష్ లక్ష రూపాయలు ఆలయ నిర్మాణానికి, విరాళాలు అందించడం పట్ల ఆలయ చైర్మన్ సభ్యుల,నిబద్ధత, కృషి పట్ల గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ చైర్మన్ ,సభ్యులు, గ్రామస్తులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



# దుబ్బ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో కొత్త పాలకవర్గానికి ఘన సన్మానం

**ఇల్లందకుంట, ఏప్రిల్ 20 (ప్రజా-జ్యోతి):**ఇల్లందకుంట మండలం ధర్మారం పరిధిలోని ప్రసిద్ధ శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం భక్తి భావంతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాచపల్లి గ్రామ సర్పంచ్ బుస అశోక్ ఆధ్వర్యంలో చైర్మన్ ముద్ద మల్ల రవీందర్‌తో పాటు మేడిపల్లి



కుమార్ కి పాలకవర్గ సభ్యులకు శాలువాలతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు.ఈ వేడుకలో మాట్లాడిన సర్పంచ్ బుస అశోక్, దుబ్బ మల్లికార్జున స్వామి మహిమ అపారమని, స్వామివారి కృపతో దేవస్థానం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చే ఈ పవిత్ర క్షేత్రంలో వారికి అవసరమైన సౌకర్యాలు,వసతులు సమకూర్చడం పాలకవర్గం ముఖ్య బాధ్యత అని పేర్కొన్నారు.చైర్మన్ ముద్ధమల్ల రవీందర్ స్పందిస్తూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భక్తుల సౌకర్యం, ఆలయ పరిరక్షణ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. రమేష్,పాల్గొన్నారు.

# ఎమ్మార్వో కార్యాలయం ఎదుట చలివేంద్రం ఏర్పాటు

**ఇల్లందకుంట, ఏప్రిల్ 20 (ప్రజా-జ్యోతి):**
వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యల్లో భాగంగా ఇల్లందకుంటలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం సర్పంచ్ దార సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఈ చలివేంద్రాన్ని



ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దార సురేష్ మాట్లాడుతూ, ఎండల తీవ్రత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అందుకే చల్లని తాగునీరు అందుబాటులో ఉండేలా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎమ్మార్వో కార్యాలయ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని అభినందించారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని, వేసవిలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.



# చలివేంద్ర ప్రారంభం

**గంభీరావుపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ గంగ సాయవ్వ మరియు పాలకవర్గ సభ్యులు కలిసి బస్టాండ్ లో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూరెల్లి రామచంద్రారెడ్డి తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# జమ్మికుంట తహశీల్దార్ నల్ల వెంకట్ రెడ్డికి పితృవియోగం

- **జమ్మికుంట తహశీల్దార్ నల్ల వెంకట్ రెడ్డికి పితృవియోగం**
- **పరామర్శించిన టాప్ జిల్లా అధ్యక్షుడు సంజీవ రెడ్డి**



**జమ్మికుంట,ఏప్రిల్20 ( ప్రజా-జ్యోతి ):** జమ్మికుంట తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న నల్ల వెంకట్ రెడ్డి కి పితృవియోగం ఏర్పడింది. తహశీల్దార్ వెంకట్ రెడ్డి తండ్రి నల్ల నారాయణ రెడ్డి సోమవారం ఉదయం మృతి చెందారు.. వారి మరణవార్త తెలిసి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షుడు ఎక్కటి సంజీవ రెడ్డి, మండలంలోని సర్పంచులు జక్కే కిరణ్, కందికట్ల మధుసూదన్ పెద్దపల్లి జిల్లాలోని ముత్తరం ధర్మబాద్ గ్రామంలో అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మృతునికి ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం అందించాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలి

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి )** ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ ప్లంబర్ కార్మికుల పెండింగ్ వేతనం ఇవ్వాలని, కార్మికునికి రెండు జతల యూనిఫాం, ఐడి కార్డు ఇవ్వాలని కోరుతు గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ ఆధ్వర్యంలో ఆసుపత్రి ముందు ధర్నా చేసి సూపరిటెండెంట్ వినతి పత్రం అందజేశారు. ఆసుపత్రి యూనియన్ అధ్యక్షులు పి.అరుణ్, కార్మికులు రాజు, అరుణ,సలీం, శంకరమ్మ, తిరుపతి, రాజయ్య, మల్లయ్యా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొండాపూర్ లో చౌడాలమ్మ–బీరప్ప పట్నాల మహోత్సవంలో పాల్గొన్న చల్మెడ...

**కోనరావుపేట,ఏప్రిల్.20(ప్రజా-జ్యోతి)**కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో శ్రీ కృష్ణ యాదవ కుర్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ చౌడాలమ్మ-బీరప్ప పట్నాల మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ మహోత్సవంలో వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మి నరసింహరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో కలిసి దేవతలకు పూజలు సమర్పించి, ప్రాంత ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు.



ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, దేవరకొండ తిరుపతి, సర్పంచులు వంకాయల గౌతమి ,బొజ్జ మల్లేశం , స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు బెదిరే దేవయ్య, సీనియర్ నాయకులు వంశీ రావు, గోపు పరశురాములు ,శివతేజ, భూమ్ రెడ్డి ,ప్రసాద్, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి ,శంకర్, కార్యకర్తలు గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు, పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో
# పాల్గొన్న ప్రభుత్వ విప్

**వేములవాడ,ఏప్రిల్,20:ప్రజాజ్యోతి.**వేములవాడ రూరల్ మండలం వెంకటంపల్లి గ్రామంలో నిర్వహిం చిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్ర భుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలి పారు అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు..ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతు న్నాయని వారు పేర్కొన్నారు..

## శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో జాబ్ మేళా

**చొప్పదండి, ఏప్రిల్ 20 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల లో ఈనెల 23న హెటిరో ఫార్మా కంపెనీ ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఈ జాబ్ మేళా కు 2024 , 2025 లో ఇంటర్ లో ఎం పి సి, బై పి సి పూర్తి చేసి 55 శాతం పొందిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి కల వారు ఈ నెల 23 వ తేదీ ఉదయం 9 గంటల వరకు తమ వెంట ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫొటో, ఎస్ ఎస్ సి, ఇంటర్ పాస్ అయిన ధృవీకరణ పత్రాలు తెచ్చుకోవాలని కోరారు.

# వేములవాడలో సినీనటి పూనమ్ కౌర్ ప్రత్యేక పూజలు



**వేములవాడ,ఏప్రిల్,20:ప్రజాజ్యోతి.**వేములవాడలోని శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆ లయమైన శ్రీ భీమేశ్వరస్వామి ని సినీనటి పూనమ్ కౌర్ దర్శించుకునిప్రత్యేకపూజలునిర్వహించారు.
ఈ సందర్భంగా ఆమె స్వామివా రికి కోడె మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు,వేదపండితులు ఆమె కు ఆశీర్వచనంఅందజేసి,స్వామివారి తీర్థప్రసాదాలను అందించా రు.ఈ కార్యక్రమం భక్తుల మధ్య భక్తి వాతావరణంలో జరిగింది

## శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి దేవస్థానం కమిటీ ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**జమ్మికుంట, ఏప్రిల్20 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి దేవస్థానం కి ఇటీవల నియామకం అయిన కమిటీ చైర్మన్ ముద్దమల్ల రవి ని, ధర్మకర్తల ను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ శాలువ తో సత్కరించి అభినందించారు. దేవస్థానానికి గత కొన్ని సంవత్సరాలుగా కమిటీ లేకపోవడంతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఈ నూతన కమిటీ దేవాలయ అభివృద్ధి లో ముందు ఉండాలని సూచించారు. నూతన ఏర్పాటు కి కృషి చేసిన జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబుకి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఓడితల ప్రణవ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆది ఆదర్శ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభా కాంక్షలు



**వేములవాడ,ఏప్రిల్, 20:ప్రజా జ్యోతి.**వేములవాడ పట్టణం లో పెండ్లి రోజు జరుపుకొనుచున్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ కు పెండ్లిరోజు శుభాకాం క్షలు సీతారామచంద్రుల్ల నిండు నూరేళ్లు ఆయుర్ఆరోగ్యాలతో మీ దాంపత్య జీవితంసుఖసంతోషంలతో సాగిపోవాలని మీరు ప్ర జా జీవితంలో మీనాయకత్వంలో ప్రజలు సుఖసంతోషాలతో జీవిం చాలి ప్రజాసేవలో మరింత ముం దుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను



## పెద్దలింగాపూర్ లో ప్రజా సమస్యల పరిష్కారంగా వార్డు సందర్శన కార్యక్రమం

**ఇల్లంతకుంట ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారం లో భాగంగా ప్రతి సోమవారం వార్డు సందర్శన కార్యక్రమంలో 3'4 వార్డుల సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ గన్నెరం వసంత మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురికి కాలువలో ఎలాంటి చెత్త వేయవద్దని ప్రతిరోజు చెత్త బండి వస్తుందని తడి పొడి చెత్త సేకరిస్తుందని ప్రజలు చెత్త బండిని మాత్రమే వినియోగించుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లవేణి రమేష్ వార్డు సభ్యులు బండారి రవి లింగంపల్లి అనిల్ కుమార్ గోడిసెల రజనీకాంత్ దర్శనం జనగం శ్రీనివాస్ ఆశ లు మల్లవ్వ భాగ్య సిబ్బంది బాబు దుర్గ ప్రసాద్ లతా తదితరులు పాల్గొన్నారు

## దాతల సహకారంతో 1826 రోజులుగా పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్



**వేములవాడ,ఏప్రిల్,20:ప్రజాజ్యోతి.**ట్రస్టు ఆధ్వర్యంలో దాతలు అందిస్తున్న సహకారంతోనిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలోభాగంగా సోమవారం రోజున లక్ష్మీ గణపతి రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమంనిర్వహించడంజరిగిం ది ఎండలు బాగా ఉండడంతో మ ధ్యాహ్నం 12 గంటల అన్నదాన కార్యక్రమంప్రారంభమవుతుందని *నేటి అన్న దాతలుగా* ఎం.ఎల్.ఏ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వనజ దంపతుల పెళ్ళిరోజు సందర్భంగా తోట రాజు కౌన్సి లర్ అక్షయ తృతీయసందర్భంగా మెటుపల్లి బండలింగాపూర్ వాస్త వ్యులుదోమకొండసత్యకృష్ణప్రసాద్ శర్మ నీలిమ దంపతులు, జగి త్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు, వట్టెముల వా స్తవ్యులుయమ దేవరాజు సమత దంపతులు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో సభ్యులు తోట రాజు (కౌన్సిలర్) అబ్దుల్ రఫిక్ స గ్గు రాహూల్ పసుల శ్రీధర్ మఠం శివకుమార్ సిన్నన్ ముబారిక్ రి షబ్ సింగ్ పాల్గొన్నా రు



## వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం

**ముస్తాబాద్, ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని పురాతన వేణుగోపాల స్వామి ఆలయం పునర్నిర్మాణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మ హేందర్ రెడ్డి , ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించిన నాయకులు, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# నామాపూర్‌లో ఇరిగేషన్ కార్యాలయం ప్రారంభం

**రైతులకు మెరుగైన సేవలు లక్ష్యం**

**ముస్తాబాద్, ఏప్రిల్ - 20 ( ప్రజా జ్యోతి):**రైతులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో ఎస్డీఎఫ్ నిధులు రూ.31 లక్షలతో నిర్మించిన ఉప కార్య నిర్వహక ఇంజనీర్ (ఇరిగేషన్ సబ్ డివిజన్ నెం.4) కార్యాలయ భవనాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి ఆయన ముఖ్య



అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. సాగు అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టి రైతులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నీటి పారుదల శాఖ పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని, రైతులకు సమయానికి సేవలు అందేలా కార్యాలయాల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.


ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి రాఘవేందర్, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీవో లచ్చాలు, సర్పంచ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా స్ఫూర్తితో 16 ఏళ్లు – పాడి ఉదయ్ నందన్ రెడ్డి ప్రత్యేకత

**వీణవంక, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి )**

వీణవంక మండల కేంద్రంలో మాడ్రన్ విలేజ్ విజన్ సంస్థ ద్వారా గత 16 సంవత్సరాలుగా ఉచితంగా కంప్యూటర్ శిక్షణ అందిస్తూ యువతకు టెక్నికల్ నైపుణ్యాలు నేర్పిస్తున్న సామాజిక సేవకుడు పాడి ఉదయ్ నందన్ రెడ్డి సేవలు విశేషంగా నిలుస్తున్నాయి.

ఆయన తీసుకున్న ఈ గొప్ప ముందడుగు వల్ల ఇప్పటివరకు వేలాది మంది విద్యార్థులు, నిరుద్యోగ యువత కంప్యూటర్ శిక్షణ పొంది వివిధ రంగాల్లో స్థిరపడినట్లు తెలుస్తోంది. గ్రామీణ ప్రాంత యువతలో డిజిటల్ అవగాహన పెంపొందించి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాడి ఉదయ్ నందన్ రెడ్డి కీలక పాత్ర




పోషిస్తున్నారు.ప్రత్యేకంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉచితంగా శిక్షణ అందించడం ఆయన సేవా భావానికి నిదర్శనంగా నిలుస్తోంది. స్థానికులు, విద్యార్థులు ఆయన సేవలను ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. కంప్యూటర్ శిక్షణ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న విద్యార్థులు యూనియన్ బ్యాంక్ ఎదుట ఉన్న శిక్షణ కేంద్రంలో చేరి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు సూచించారు.

## బసవేశ్వర ఆశయాలను ఆచరిస్తే సమాజంలో సమానత్వం సాధ్యం

**అదనపు కలెక్టర్ డి. వేణు***

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ - 20 ప్రజా జ్యోతి;**బసవేశ్వర ఆశయాలను, ఆలోచనలను మనమందరం ఆచరిస్తే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ డి. వేణు అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బసవేశ్వర జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ డి. వేణు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, బసవేశ్వరుని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపన కోసం బసవేశ్వరుడు అనుభవ మంటపాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేసే వేదిక కల్పించారని తెలిపారు. మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేయడంతో పాటు, విద్య, ఆధ్యా



త్మికత ద్వారా సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారని చెప్పారు.సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందాలంటే బసవేశ్వరుని ఆలోచనలు ఎంతో అవసరమని, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, బీసీ అభివృద్ధి శాఖ అధికారులు, సిబ్బంది, ఇతర జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సాహితీవేత్త తూము నర్సయ్య ను అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్-20 ప్రజా జ్యోతి;***ప్రముఖ రచయిత, వ్యాఖ్యాత తూము నర్సయ్య సాహితీ కృషికి గాను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* అభినందించారు.



జిల్లా స్థాయిలో జరిగే వివిధ కార్యక్రమాలకు నర్సయ్య వ్యాఖ్యాతగా(యాంకర్ )వ్యవహరిస్తూ, తన వాక్చాతుర్యంతో అతిథులను, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నారని కలెక్టర్ కొనియాడారు.నర్సయ్య రాసిన కవితలు సామాజిక స్పృహను, మానవ విలువలను, ప్రకృతి సౌందర్యాన్ని, ప్రేమానురాగాలను ప్రతిబింబిస్తున్నాయని, క్లిష్టమైన భావాలను సైతం సామాన్యులకు అర్థమయ్యేలా సరళమైన పదాలతో వ్యక్తీకరించడం నర్సయ్య ప్రత్యేకత అని, వారి కవితలు పాఠకులను ఆలోచింపజేస్తాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

*నేను మీ నాను* అనే పుస్తకాన్ని రచించిన సందర్భంగా నర్సయ్య కు జిల్లా కలెక్టర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో ఆయన మరిన్ని కవితా సంపుటాలను వెలువరించాలని, సాహితీ రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.



## అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు నిత్యవసర సరుకుల అందజేత

**ముస్తాబాద్, ఏప్రిల్ 20**అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు సుమారు రూ.12,000 విలువగల నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సరుకులు ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ఎంతో దోహదపడనున్నాయి. అవసరమైన వారికి సహాయం అందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చి సహాయం చేసిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు సేవాభావాన్ని ఫౌండేషన్ సభ్యులు ప్రశంసించారు. ఇటువంటి దాతల సహకారం ఫౌండేషన్ కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా వారికి అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో మరింత మంది ముందుకు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సాహిత్య రంగంలో డాక్టర్ మలయశ్రీ పాత్ర మరువలేనిది

**సి పి ఐ సీనియర్ నాయకుడు చాడ వెంకటరెడ్డి**



**కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్ 20( ప్రజా-జ్యోతి ):**సాహిత్య రంగంలో ప్రముఖ కవి, రచయిత డాక్టర్ మలయశ్రీ చేసిన సేవలు మరువలేనివని సిపిఐ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. మానవత్వ వాదిగా, హేతువాదిగా, అభ్యుదయ భావాలతో జీవించిన గొప్ప వ్యక్తిగా మలయశ్రీని ఆయన కొనియాడారు. కరీంనగర్ జిల్లా రేకుర్తికి చెందిన డాక్టర్ మలయశ్రీ ఇటీవల మృతి చెందడంతో, సోమవారం ఆయన నివాసానికి వెళ్లిన చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్తో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించి, మలయశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ, వామపక్ష, అభ్యుదయ దృక్పథంతో మానవాళి సమస్యలను అధ్యయనం చేసి, వాటిని కవితలు, రచనల రూపంలో ప్రజలకు అందించిన గొప్ప రచయితగా మలయశ్రీ నిలిచారని పేర్కొన్నారు. కులాలు, మతాలు, సమాజంలోని అంతర్లీన అంశాలపై ఆయన ఎన్నో కవితలు, సామెతలు రచించి, సమానత్వం, దోపిడీ రహిత సమాజం కోసం కృషి చేశారని తెలిపారు. సుమారు 30 ఏళ్ల క్రితం తాను చిగురుమామిడి మండల పరిషత్ అధ్యక్షుడిగా, సిపిఐ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో మలయశ్రీ రచించిన "సామెతలు హేతువాదం" పుస్తకాన్ని తనకు అంకితం చేయడం గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. మలయశ్రీ కవిగా, రచయితగా మాత్రమే కాకుండా హేతువాదిగా, నీతి, నిజాయితీ విలువలతో జీవించిన వ్యక్తిగా నిలిచారని కొనియాడారు. భవిష్యత్తులో మలయశ్రీ రచనలపై కార్యక్రమాలు నిర్వహించి ఆయన సాహిత్య వారసత్వాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తానని, యువత అలాంటి మహనీయుల ఆదర్శాలను అనుసరించాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు టేకుమల్ల సమ్మయ్య, గూడెం లక్ష్మీ, పైడిపల్లి రాజు, హుస్నాబాద్ మండల కార్యదర్శి గడిపె మల్లేష్ పాల్గొన్నారు.



## శాతవాహనలో ప్రశాంతంగా డిగ్రీ పరీక్షలు

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 20( ప్రజాజ్యోతి )**
శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహిస్తున్న బీఏ, బీకాం, బీఎస్సీ రెండవ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతున్నాయి.విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా కరీంనగర్ పట్టణంలోని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల, వివేకానంద డిగ్రీ కళాశాల, అపూర్వ మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షా నియంత్రణాధికారి డాక్టర్ డి సురేష్ కుమార్ కూడా ఆయనతో పాటు పాల్గొన్నారు.పరీక్షలు నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించిన అనంతరం ఉపకులపతి మాట్లాడుతూ, పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యిన వెంటనే మూల్యాంకన ప్రక్రియను వేగవంతం చేసి, ఫలితాలను సకాలంలో విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## లో వోల్టేజ్ విద్యుత్ సమస్య పరిష్కారం

**గంభీరావుపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి);**గంభీరావు పేట మండలం ముచ్చర్ల గ్రామంలో 1వ వార్డులో లో వోల్టేజ్ సమస్య వల్ల నిత్యం కరెంటు పోవడం వల్ల ఇబ్బంది జరుగుతుందని తెలుసుకొని గ్రామ సర్పంచ్ నక్క ప్రశాంత్ మరియు ఒకటో వార్డ్ మెంబర్ గొండ్లే తిరుపతి ఆధ్వర్యంలో నూతన 15 కే వి డి టి ఆర్ ను ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ఇట్టి సాంక్షన్ కు కృషిచేసిన రీజియన్ పి డి ఓ ఎల్ ఏఈఈ, వార్డు సభ్యులు ఏడరపు దేవరాజు గ్రామ ప్రజలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**గంభీరావుపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి);**
గంభీరావు పేట మండలం మండలంలోని, దమ్మన్నపేట, గజ సింగవరం, సముద్ర లింగాపూర్, గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను, మార్కెట్ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ, మరియు గ్రామ సర్పంచులతో కలిసి వడ్ల కొలువ కేంద్రాలు ప్రారంభించారు ప్రారంభించారు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ మాట్లాడుతూ, రైతులు పండించిన వరి ధాన్యాన్ని జలాలను నమ్మి మోసపోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని అమ్ముకొని, ప్రభుత్వం నిర్ణయించిన ధరను పొందాలని, వడ్లతూకం 40 కిలోల 600 గ్రాములు మాత్రమే బస్తా తూకం వేయాలని ఐకెపి సెంటర్ నిర్వాహకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో, తాసిల్దార్ మారుతి రెడ్డి , ఏపీఎం జయసుధ , హర్ష హనుమాన్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, హమీద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హనుమంత రెడ్డి, తోపాటు మహిళా సంఘ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: చొప్పదండి ఎమ్మెల్యే

**గంగాధర ఏప్రిల్ 20: (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. సోమవారం గంగాధర మండలం మధురా నగర్ లో హాక నిర్వాహకుడు జాగిరపు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హాక ఫార్మర్స్ సర్వీస్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీసీఎంఎస్, రైతు సేవా కేంద్రాల మాదిరిగానే హాక సర్వీస్ సెంటర్లో కూడా వ్యవసాయ సేవలు అందుతాయని తెలిపారు. రైతులు హాక సర్వీస్ సెంటర్లను వినియోగించుకొని వ్యవసాయ సేవలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, సర్పంచ్లు,కాదరి రేణుక కనుకయ్య,వేముల భాస్కర్,రెండ్ల శ్రీనివాస్,బాసవేణి శ్రీనివాస్,తూం రాజు, సత్తు కనుకయ్య, సాగి అజయ్ రావు,మేర్గ కొండయ్య, ప్రేమ్ కుమార్, మంత్రి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.





## ఎంపీ బండి సంజయ్ కలిసిన బిజెపి పరమేష్.

**వేములవాడ,ఏప్రిల్,20 :ప్రజాజ్యోతి.**వేములవాడ రూరల్ మండలా ధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల సమస్యల పరిష్కారం కొ రకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యు లు కేంద్ర హోంశాఖసహాయమంత్రి వర్యులు బండి సంజయ్ కుమా ర్ ని మర్యాదపూర్వకంగా కలవ డం జరిగిందిసమస్యలపై సానుకూలంగా స్పం దించిన ఎం పి సంజయ్ కుమార్ కు రూరల్ గ్రామాల ప్రజల తరపు న ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది



## ఏపీ సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి ):**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకుని వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమాన్ని పార్లమెంట్ కార్యాలయ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, కరీంనగర్ పట్టణ మాజీ అధ్యక్షుడు శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వేడుకల్లో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.



## స్కూల్ మేళా, గ్రాడ్యుయేషన్ డే

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి ):** పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పి & జి ప్రతం సహకారంతో కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని మారుతీనగర్ సెక్టార్, రాజీవ్ నగర్, కోతిరాంపూర్ సెక్టార్, లక్ష్మినగర్ అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ మేళా, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీడీపీవో సబిత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు ప్రతిరోజూ వచ్చే చిన్నారులు చురుకుదనం కనబరుస్తారని, ముఖ్యంగా 3 నుంచి 6 సంవత్సరాల మధ్య వయస్సులో పిల్లల మెదడు అభివృద్ధి వేగంగా జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పి & జి ప్రతం మాస్టర్ ట్రైనర్ రాజేందర్, తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల ఐదు అభివృద్ధి రంగాల్లో ప్రగతిని ఆటల ద్వారా అంచనా వేసి రిపోర్ట్ కార్డులను అందజేశారు. అంగన్వాడీ టీచర్ పద్మ పిల్లలతో పాటలు, నృత్యాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీడీపీవో సబిత, సూపర్వైజర్లు అరుణ, రాజేశ్వరి, పి & జి ప్రతం మాస్టర్ ట్రైనర్ రాజేందర్, బీసీ సతీష్, అంగన్వాడీ టీచర్ పద్మతో పాటు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.



## మోటార్ పంపుకు మరమ్మతులు

**గంగాధర ఏప్రిల్ 20: (ప్రజా జ్యోతి):**గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రక్షిత మంచినీటి నల్లాల బావి మోటర్ పంప్ సెట్ లోవోల్టేజ్తో ఇటీవల కాలిపోగా ప్రజలకు నీటి సమస్య ఉండకూడదని గుర్తించిన సర్పంచ్ శంకరయ్య సోమవారం వైన్డింగ్ మరమ్మతులు చెపించారు చేపించి నీటిని సరఫరా అయ్యే విధంగా చొరవ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ద్యావ బహదూర్ రెడ్డి, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతు వేదికల్లో శిక్షణ కార్యక్రమం



**చొప్పదండి, ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి, గుమలాపూర్, ఆర్నకొండ రైతు వేదికల్లో సోమవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సాయిల్ హెల్త్ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ వివరాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు భరోసా రెండవ దశ నిధుల విడుదల లైవ్ స్ట్రీమింగ్ నిర్వహించారు. రైతులు, ఏవో మమత పాల్గొన్నారు.

## దేహమే దేవాలయం శ్రమను మించిన సౌందర్యంలేదు బసవేశ్వరుడు



**వేములవాడ,ఏప్రిల్,20:ప్రజాజ్యోతి.** సవేశ్వర మహారాజ్ జయంతి ( బసవ జయంతి ) 12వ శతాబ్ద పు గొప్ప సంఘసంస్కర్త తత్వవేత్త మరియు లింగాయత్ మతస్థా పకుడైన బసవ అన్న జన్మదినం ఇది ప్రతి సంవత్సరం వైశాఖ మా స శుక్లపక్ష తృతీయ (ఏప్రిల్ లేదా మే) నాడు కర్ణాటక ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ఘనంగా బసవ జయంతి జరుపుకుంటారు కులరహితాసమాజంస మానత్వం కోసం పోరాడినజయంతి జరుపు కుంటాం బసవ అనుచరులు ప్రజ లు ఈ రోజున బసవేశ్వరుని చిత్ర పటాలకువిగ్రహాలకుపూలమాలలు వేసి నివాళులర్పిస్తారు బసవన్న కుల వర్గ లింగ వివక్షత ను వ్యతిరేకించి అందరూ సమా నమేననిబోధించారు సామాజిక ఆధ్యాత్మిక చర్చలకోసం ప్రపంచం లోమొదటి పార్లమెంట్ వంటి బసవజయంతికేవలంఒకపండుగమాత్రమేకాదుమానవతవాదంసామాజికసమతూల్యతనుగుర్తుచేసేరోజుఅందుకేబసవేశ్వరునికిప్రాధాన్యతఅతనిజయంతిసందర్భంగా అందరూనివాళులుఅర్పిస్తారు

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 20( ప్రజాజ్యోతి )**నగరపాలక సంస్థ ప్రజావాణీ దరఖాస్తులను ప్రాధాన్యతగా పరిష్కరించాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. సోమవారం రోజు నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ప్రజా వాణీ జరిగింది. కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్ పలు విభాల అధికారులు ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ప్రజా వాణీ మొత్తం 22 దరఖాస్తులు రాగా... ఇందులో ఇంజనీరింగ్ 6, టౌన్ ప్లానింగ్ 10, రెవెన్యూ 6, చొప్పున దరఖాస్తులు రావడం జరిగింది. దరఖాస్తుల పరిష్కారం సంబంధించి సెక్షన్ల వారిగా దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# ఉచిత మజ్జిగ ,చలివేంద్రం ప్రారంభం



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 20( ప్రజా-జ్యోతి ):**తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన ప్రజల కోసం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అదే సందర్భంలో కరీంనగర్ జిల్లా రెవెన్యూ అసోసియేషన్ తరఫున స్థానిక కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ప్రారంభించారు. చలివేంద్రం మరియు మజ్జిగ పంపిణీ కేంద్రాలను ఆవిష్కరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో ఎండల తీవ్రత పెరగడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రజావాణి కార్యక్రమాలకు దూర ప్రాంతాల నుండి వచ్చే వారు ఎండలో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, వారికి చల్లని తాగునీరు, మజ్జిగ అందించడం ఉపశమనాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు.ఉద్యోగులు కూడా ఎండల ప్రభావంతో అలసటకు గురవుతున్నారని, చలివేంద్రం ఏర్పాటు చేయడం వారికి ఉపయోగకరమని తెలిపారు. అలాగే రెవెన్యూ క్లబ్ సెక్రటరీ విజయ్, ఏవో సుధాకర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీచరణ్ గౌడ్, ఆర్డీవో కే. మహేశ్వరరావు, ఏవో గడ్డం సుధాకర్, తహసీల్దార్లు నరేందర్, రాజేష్, రెవెన్యూ అసోసియేషన్ కార్యదర్శి విజయకుమార్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

### పాల డైరీ వారి కళ్యాణమస్తు పథకం ద్వారా

## పుస్తెమట్టెలు అందజేత

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**



తంగళ్ళపల్లి మండలం దేశయిపల్లె గ్రామంలో పాడిరైతు పెండ్యాల దేవిరెడ్డి జయల కూతురు రమ్య వివాహానికి కరీంనగర్ డెయిరీ ద్వారా పుస్తెమట్టెలు అందజేసిన నేరెళ్ల రూట్ సూపర్వైజర్ ఉమ్మారెడ్డి భానుచందర్ రెడ్డి. ఈసందర్భంగా ఉమ్మారెడ్డి భానుచందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చెపట్టిందని అందులో భాగంగా కళ్యాణమస్తు పథకంలో భాగంగా ఆడబిడ్డ పెళ్లికి పుస్తెమట్టెలు అందజేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో దేశయిపల్లె పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు గట్టు లక్ష్మారెడ్డి,డైరెక్టర్లు మరియు సెక్రటరీ గోపన్నగారి హరీష్,తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):**తంగళ్ళపల్లి మండలం దేశాయిపల్లె,తాడూరు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశలు చేశారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి పంపిన చిరుకానుకగా పట్టు వస్త్రాలను లబ్ధిదారులకు అందజేసిన నాయకులు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ ఊపాధ్యక్షులు నేరెళ్ల నర్సింగం గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు టోనీ,సర్పంచ్ లు,సుధాకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల పరుశురాం,ఆరేపల్లి బాలు,మండల ఉపాధ్యక్షులు గుగ్గిల శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగెల రాజు,నాయకులు గట్టు రాజీ రెడ్డి శ్రీరామ్,శ్రీనివాస్,లింగారెడ్డి, తిరుపతి,కంకణాల రమేష్,గడ్డమీ శ్రీనివాస్,కొత్త రవి,మల్లేశం,సిరిసిల్ల దేవయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న, వరి ధాన్య కొనుగోలు కేంద్రాల ప్రారంభం

- **రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న ప్రభుత్వం: గంగుల కమలాకర్**



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో దళారి వ్యవస్థను ప్రభుత్వమే ప్రోత్సహిస్తోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆరోపించారు. పంట మార్పిడిని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం, అదే మార్పిడిలో భాగంగా సాగు చేసిన మొక్కజొన్న కొనుగోలులో రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.కరీంనగర్ నియోజకవర్గంలో పర్యటించిన ఆయన, కరీంనగర్ వ్యవసాయ మార్కెట్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, కొత్తపల్లి మండలం మల్కాపూర్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కేంద్రాల్లో రైతుల కోసం కల్పించిన సౌకర్యాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.కరీంనగర్ నియోజకవర్గంలో సుమారు 3 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగిందని, దానికి అనుగుణంగా మరిన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎకరాకు 35 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వస్తున్నప్పటికీ, ప్రభుత్వం 25 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడాన్ని ఆయన తప్పుబట్టారు. మిగతా దిగుబడిని రైతులు ఏం చేయాలనే ప్రశ్నను లేవనెత్తారు.దళారులు క్వింటాల్‌కు తక్కువ ధర చెల్లించడం వల్ల రైతులు నష్టపోతున్నారని, ఇది దళారీ వ్యవస్థకు ప్రోత్సాహమిచ్చే చర్యగా మారిందని విమర్శించారు. ఎకరాకు పండిన మొత్తం దిగుబడిని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.కొనుగోలు కేంద్రాలను తాత్కాలికంగా ప్రారంభించి మధ్యలో మూసివేస్తే సహించబోమని, చివరి గింజ వరకు కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని గంగుల కమలాకర్ హెచ్చరించారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**గంభీరావుపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి);**
గంభీరావుపేట మండలం మండలంలోని, దమ్మన్నపేట, గజ సింగవరం, సముద్ర లింగాపూర్, గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను, మార్కెట్ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ, మరియు గ్రామ సర్పంచులతో కలిసి వడ్ల కొలువ కేంద్రాలు ప్రారంభించారు

ప్రారంభించారు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ మాట్లాడుతూ, రైతులు పండించిన వరి ధాన్యాన్ని జలాలను నమ్మి మోసపోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని అమ్ముకొని, ప్రభుత్వం నిర్ణయించిన ధరను పొందాలని, వడ్లతూకం 40 కిలోల 600 గ్రాములు మాత్రమే బస్తా తూకం వేయాలని ఐకెపి సెంటర్ నిర్వాహకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో, తాసిల్దార్ మారుతి రెడ్డి , ఏపీఎం జయసుధ , హర్ష హనుమాన్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, హమీద్, కొమిరిశెట్టి తిరుపతి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హనుమంత రెడ్డి, తోపాటు మహిళా సంఘ



# మైనారిటీల సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం

- జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్ కుమార్ నాయుడు**
- వెల్ఫేర్ వీక్ సందర్భంగా విస్తృత కార్యక్రమాలు అమలు*




**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి:**ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వెల్ఫేర్ వీక్ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీల సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్ కుమార్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ వీక్ కార్యాచరణ ప్రణాళికను వివరించారు. ఏప్రిల్ 20న ప్రజా ప్రతినిధులు, కమ్యూనిటీ పెద్దల సమక్షంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, ఏప్రిల్ 21న లబ్ధిదారులతో సమావేశాలు, మైనారిటీ మహిళలకు కుట్టు యంత్రాల పంపిణీ చేపడతారు. ఏప్రిల్ 22న యువతకు నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు టీజీఎంఆర్ సంస్థల్లో మరమ్మతుల గుర్తింపు చేపడతారు.ఏప్రిల్ 23న పేరెంట్-టీచర్ సమావేశాలు నిర్వహించి విద్యార్థులకు అవసరమైన సహకారం అందిస్తారు. ఏప్రిల్ 24న ముస్లిం ఫకీర్, తుర్కా కాషా కమ్యూనిటీ సభ్యులతో సమావేశాలు, చర్చిల నిర్మాణాల పరిశీలన, ఉపాధ్యాయులకు సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 25న అర్హులైన మైనారిటీ మహిళలు, విధవలు, అనాథలతో సమావేశాలు నిర్వహించి ఆర్థిక సహాయం విస్తరణ, చర్చిలలో మరమ్మతులు, క్రీడా శిబిరాల ప్రారంభం చేపడతారు. ఏప్రిల్ 26న ర్యాలీలు, ఫోటో ప్రదర్శనలు నిర్వహించడం, ఎంపీడీవోలను సందర్శించి లబ్ధిదారుల ధృవీకరణ వేగవంతం చేయడం, టీజీఎంఆర్ సంస్థల్లో ఖాళీల భర్తీకి "బడి బాట" కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లాలో మైనారిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తున్నామని, ప్రజలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సూచించారు.

## విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చర్యలు



**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్:** ముస్తాబాద్, ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి):ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో సంక్షేమ వారోత్సవాలను పురస్కరించుకుని, ముస్తాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో కిచెన్ అండ్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు విద్యాలయం కిచెన్, డైనింగ్ హాల్ ఆవరణ, ఫ్రీజర్లు పరిశీలించి, విద్యార్థినులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్యం,సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రాఘవేందర్, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీవో లచ్చాలు, విద్యాలయం ప్రత్యేక అధికారి, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, జీసీడీఓ పద్మజ, ఏఎంసీ చైర్మన్ తలారి రాణి, ముస్తాబాద్ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా టేకుల శ్రావణ్



**హుజురాబాద్, ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా హుజురాబాద్ పట్టణానికి చెందిన టేకుల శ్రావణ్ ఎన్నికయ్యారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎన్నికైన టేకుల శ్రావణ్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్, మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రావణ్ జిల్లా కార్యదర్శిగా ఎన్నిక పట్ల హుజురాబాద్ మండల, పట్టణ అధ్యక్షులు కొల్లూరి కిరణ్, మేకల తిరుపతి, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వేముల పుష్పలత తోపాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు

## 45 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* సోమవారం ఫీల్డ్ సందర్శనలో భాగంగా *ఐ.టీ.ఐ. పునరుద్ధరణ పనులను , మార్కెట్ యార్డ్‌లో నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం పనులను పరిశీలించారు.* ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,* చేపడుతున్న అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులో పూర్తి కావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఐటీఐ మరియు ఇండోర్ స్టేడియం పనులను వచ్చే 45 రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.పనుల అమలులో సమన్వయం పాటిస్తూ, అవసరమైన వనరులు సమయానికి అందుబాటులో ఉంచాలని, ఎటువంటి ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, పాల్గొన్నారు.

## రేణికుంట లో ఉచిత మెగా వైద్య శిబిరం



**తిమ్మాపూర్ ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించటం జరిగింది.గ్రామ సర్పంచ్ ఎలుక ఆంజనేయులు ఆధ్వర్యంలో సన్ రైజ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆరోగ్య పరీక్షలుచేయించుకున్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు సంబంధించి పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ప్రత్యేకంగా, గ్రామంలోని పేద మధ్యతరగతి ప్రజలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని ఆరోగ్య సేవలు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్న వారికి ఈ కార్యక్రమం ఉపశమనమని గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, చాలామందికి ఉపయోగకరమైనదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి,వార్డు సభ్యులు బోయిని శంకరయ్య కొర్రి వంశీ,కనపర్తి చంద్రశేఖర్,పోతుగంటి అనిల్, నాయకులు రాగుల చిరంజీవి,పోతుగంటి రమేష్,సన్ రైజ్ హాస్పిటల్ డాక్టర్ సాయికిరణ్ డాక్టర్ సురేష్ కొత్తూరి రాజేందర్ క్యాంప్ మేనేజర్ సతీష్ రామకృష్ణ హాస్పిటల్ వైద్య బృందం గ్రామ పెద్దలు,యువత పాల్గొన్నారు.

## ఇందిరమ్మ .ఇల్లుకు ముగ్గుపోసిన .మాజీ. ఎంపీపీ

**గోపగోని సారయ్య గౌడ్.**



**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి ..చెందిన మెట్టు శ్రీశైలం గౌడ్. ఇందిరమ్మ పథకంలో. నిర్మించుకుంటున్న ఇల్లు. ..జిన్న రామచంద్రా రెడ్డి.కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సోన్నాయి బెంకం శివరామకృష్ణ.ఉప సర్పంచ్ గోలి సుధాకర్.వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు. మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. మాజీ ఎంపిటిసి పొట్యాల మొండయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**వేములవాడ,ఏప్రిల్,20:ప్రజాజ్యోతి.**వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కార్యాలయంలో కరీంనగర్ రాంనగర్ కు చెందిన ఆసాని రాజారాంరెడ్డి తీవ్ర అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు.నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 1,75,000 రూపాయల విలువ గల ఎల్‌ఓసీ వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు.ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## కళాకారులకు ఘన సన్మానం

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి )**ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ నిర్వహించిన జాతీయ స్థాయి నాటికల పోటీలో తెలంగాణ రాష్ట్రము తరపున ఆగస్టీన్ రచించి, దర్శకత్వం వహించిన *కనువిప్పు* నాటిక ప్రదర్శించి అద్భుత ప్రతిభ కనపర్చిన ఇందిర జాతీయ ఉత్తమ నటిగా ఎంపిక కాగా ఇందులో నటించిన ఆగస్టీన్, రేష్మ, వసంత, రుక్సానా, ఇందిర, రమేష్, స్వాతి, రఫీ లు తమ నటనతో రంజింప జేశారు ఈ సందర్భంగా బండ గోపాల్ రెడ్డి కళాకారులను సన్మానించి, మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రదర్శన చేసిన నాటిక లో తమ కొత్త పల్లి లో ఉద్యోగం చేసేవారు ఉండటం సంతోషం అని పేర్కొన్నారు.కళాకారులు ఇలాంటి ప్రదర్శన లు చేయాలని ఆకాంక్షించారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం నిర్వహణ



**ముస్తాబాద్, ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి):**ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మామిండ్ల ఉమ అంజనేయులు తమ కొత్త ఇంటిని నిర్మించుకొని గృహప్రవేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి , ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎళ్ల బాల్ రెడ్డి హాజరయ్యారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, ఇలాంటి కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## తహశీల్దార్ నల్ల వెంకట్ రెడ్డిని పరామర్శ



**జమ్మికుంట,ఏప్రిల్20 ( ప్రజా-జ్యోతి ):** జమ్మికుంట తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న నల్ల వెంకట్ రెడ్డి తండ్రి నల్ల నారాయణరెడ్డి సోమవారం మృతి చెందగా కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట దేవస్థాన మాజీ చైర్మన్ దేశిని కోటి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ఎర్రం సతీష్ రెడ్డి, దుబ్బమల్లన్న అలయకమిటి చైర్మన్ ముద్దమల్ల రవి, మాజీ కౌన్సలర్ బొంగోని వీరన్న, ఇల్లందకుంట దేవస్థానం మాజీ ధర్మకర్త మర్రి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సంఘటితం దేశానికి శ్రీరామరక్ష

- హిందూ ధర్మ రక్షణకు నడుం బిగిద్దాం
- హిందువులందరూ ఏకం కావాలి



**ఇల్లంతకుంట ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూరు ఉపమండల కేంద్రంలో కందికట్కూర్ ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు వటపురి నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా హిందూ సమ్మేళ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ ముక్తానంద స్వామి జీ మాట్లాడుతూ హిందుత్వము మానవాళి హితం కోరే ధర్మమని, హిందువు మతతత్వవాది కాదని ఆయన చెప్పారు. మతం వేరు, ధర్మం వేరు అని పేర్కొన్నారు. హిందువుగా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని తెలుసుకుని ఆచరించాలని వివరించారు. కుటుంబం నుండి పరివర్తన కొరకు మహిళలు పాటుపడాలని కోరారు. దేవాలయాలను శక్తివంతము చేయాలని అన్నారు.హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని,హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని అన్నారు. ప్రధాన వక్తగా ఆర్ఎస్ ఎస్ కరినగర్ విభాగ్ సహ సంపర్క్ ప్రముఖ్ కుమ్మరికుంట సుధాకర్ మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన కొరకు ఆర్ఎస్ఎస్. స్థాపన జరిగిందని చెప్పారు.హిందువులు స్వాభిమానం, దేశభక్తి,సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు.దేశభక్తి సంస్థ ఆర్ఎస్ఎస్ అని,దేశభక్తులను తయారుచేయటమే ఆర్.ఎస్.ఎస్. వందేళ్ళుగా చేస్తుందని వివరించారు.హిందూ చైతన్యంతో దేశంలో అన్ని రంగాలు పరిపుష్టం అయ్యాయని పేర్కొన్నారు.పంచపరివర్తనతో కుటుంబంలో మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత,స్వదేశీ పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అందరము పాటించాలని పేర్కొన్నారు.సమ్మేళనంలో విద్యార్థులచే వేయబడిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నవి. సామూహిక భజనలతో సమ్మేళనం ఆద్యంతం ఆనందంగా,కోలాహలంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కరినగర్ జిల్లా సహ శారీరక్ ప్రముక్ ఎలిగేటి వంశీ,కరినగర్ జిల్లా పర్యావరణ ప్రముక్ బత్తిని ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీకాంత్ రెడ్డి,కోశాధికారి చల్ల సాగర్ రెడ్డి,వల్లంపట్ల గ్రామ సర్పంచ్ నేరెళ్ళ విజయ్, రంగంపేట గ్రామ సర్పంచ్ మేడిపల్లి భాస్కర్ రెడ్డి,నిర్వహణ సమితి సభ్యులు మామిడి రాములు ,భూమల్ల అనిల్ కుమార్ చదువాల శ్రీధర్ తుమ్మనపల్లి కమలాకర్ రావు సిద్ధం మహేందర్ బూమల్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



### భావనఋషి సమాజ సేవ సంఘము
## కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**వేములవాడ,ఏప్రిల్,20:ప్రజాజ్యోతి.**బావనా ఋషిసమాజ సేవా సం ఘం మార్కండేయనగర్ వేముల వాడ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం మార్కండేయ నగర్ లో అంగరంగ వైభవంగా జరిగింది ఇట్టి కార్యక్రమానికి విశిష్ట అతి థులు 25 వ వార్డు కౌన్సిలర్ కొ క్కుల బాలకృష్ణ(రాజు) ఐదో వార్డు కౌన్సిలర్ వాసాల శ్రీనివాస్ లావణ్య మరియు పట్టణ పద్మ శాలి అధ్యక్షులు రాంపల్లి వెంకట రమణ. ఉపాధ్యక్షులు కొక్కుల శ్రీనివాస్ పాలకవర్గం బిజెపి పట్ట ణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్. హాజ రై నూతనంగా ఎన్నికైన మార్కం డేయనగర్ అధ్యక్షులు దూస ర ఘు కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారంజరిపించిసన్మానంచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ పద్మ శాలికు ల బాంధవులు పాల్గొన్నారు కార్య క్రమానికి సభ నిర్వాహక అధికా రిగా చిప్పయాదగిరి వ్యవహరిం చారు

## మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్లేస్మెంట్ల జోరు



**రామగిరి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :**మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్లలో విద్యార్థులు మరోసారి ప్రతిభ చాటుకున్నారు. ఫైనల్ ఇయర్ చదువుతున్న ఆరుగురు విద్యార్థులు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధించి కళాశాల ప్రతిష్టను మరింత పెంచారు. సీఎస్ఎం విభాగానికి చెందిన కావలి దీక్షిత్ జిబిబి ప్రైవేట్ లిమిటెడ్‌లో రూ.12 లక్షల ప్యాకేజీతో ఎంపికై అగ్రస్థానంలో నిలిచాడు. మరో మెకానికల్ విద్యార్థి గండే దేవేందర్ రూ.2.6 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం పొందాడు. ప్లేస్మెంట్ సాధించిన విద్యార్థులకు సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ నియామక పత్రాలను అందజేసి అభినందించారు. కళాశాలలో ప్లేస్మెంట్ సెల్ సమర్థంగా పనిచేస్తుండటం వల్లే ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ప్రొఫెసర్ చెరుకు శ్రీధర్ రెడ్డి, ప్లేస్మెంట్ సెల్ ఇంచార్జ్ కావ్య, పరిపాలనాధికారి సుమన్, పీడీ పింగిళి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో గ్రామముతో శ్రీ రాచర్ల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాలు రాతితో నిర్మించారు సోమవారం రోజు 11 గంటలకు 30 నిమిషాలకు మహా పూర్ణాహుతి మహా కుంభ సంప్రోక్షణ నేత్రాల్యాసం. పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు .ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు శ్రీ వెంకటేశ్వర దేవాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గడ్డం నరసయ్య కొండూరు రవీందర్రావు పాల్గొన్నారు.



## నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే ధ్యేయం

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లక్ష్యం పుల్కమ్ రాజు .**



**వేములవాడ,ఏప్రిల్,20:ప్రజాజ్యోతి.**వేములవాడలో (ఇందిరమ్మ) డ బుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనుల పరి శీలన నాణ్యతలో రాజీ పడవద్దని స్పష్టీకరణ యుద్ధప్రాతిపదికన పేదల ఇళ్ల నిర్మాణంచేయాలి వేములవాడపట్టణంలోని నిరు పేదలకు సొంతింటి కల నెరవేర్చ డమే లక్ష్యంగా మున్సిపల్ యం త్రాంగం పనులను వేగవంతం చే స్తోంది. ఆర్టీసీ డిపో సమీపంలో నిర్మిస్తున్న (ఇందిరమ్మ) డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులను మున్సి పల్ చైర్మన్ పుల్కం రాజు, కమిష నర్ సంపత్ కుమార్‌తో కలిసి సో మవారం పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న బ్లాకులను సందర్శిం చిన ఆయన, అక్కడ విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనపై అధికారులతో చర్చించారు. స్థానిక ఎమ్మెల్యే, ప్ర భుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో నిరంతర పర్యవేక్షణలో పనులు శరవేగంగా సాగుతున్నా యని చైర్మన్ పేర్కొన్నారు. సాధ్యమైనంత త్వరగా నిర్మాణాలను పూర్తి చేసి, లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించడమే తమధ్యే యమని స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ కు మార్ పనుల పురోగతిని వివరిం చగా, వైస్ చైర్మన్ నరాల శేఖర్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేం దుకు కౌన్సిల్ తరపున పూర్తిస హకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మె నెజర్, కౌన్సిలర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ వెంకట్ రెడ్డిని పరామర్శించిన నాయకులు



**జమ్మికుంట,ఏప్రిల్20 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న నల్ల వెంకట్ రెడ్డి తండ్రి నల్ల నారాయణ రెడ్డి సోమవారం మృతి చెందగా కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. పెద్దపెల్లి మండలం ముత్తారం గ్రామంలోని వారి నివాసంలో నారాయణరెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట దేవస్థాన మాజీ చైర్మన్ దేశిని కోటి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, దుబ్బమల్లన్న అలయకమిటి చైర్మన్ ముద్దమల్ల రవి, మాజీ కౌన్సలర్ బొంగోని వీరన్న, ఇల్లందకుంట దేవస్థానం మాజీ ధర్మకర్త మర్రి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### హ్యూమన్ రైట్స్ జిల్లా కౌన్సిల్
## జనరల్ సెక్రటరీగా పోల్సాని సునీల్ రావు



**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):**కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని తారుపల్లి గ్రామానికి చెందిన .పోల్సాని సునీల్ రావు. హ్యూమన్ రైట్స్ జిల్లా కౌన్సిల్ జనరల్ సెక్రటరీగా. నియామకమయ్యారు. నా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు కొండల రాజేందర్ .నేషనల్ చైర్మన్ శ్రీకాంత్ లకు .ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ సమస్యలపై సమీక్ష

**రామగిరి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :**మండలంలోని రత్నాపూర్ గ్రామంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంథని డివిజన్ ఎన్‌పీడీసీఎల్ ఏ.డీ.ఈ వంగల వెంకటనారాయణ విద్యుత్ సమస్యలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. మండలంలో విద్యుత్ సరఫరా లోపాలు, తక్కువ వోల్టేజ్, ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా తరచూ విద్యుత్ కోతలు నమోదవుతున్న ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని నియమించడం, పాడైన ట్రాన్స్‌ఫార్మర్లను వేగంగా మరమ్మతు చేయడం, అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేయడం వంటి చర్యలపై దృష్టి సారించాలని సూచించారు. వినియోగదారుల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు కాల్ సెంటర్ మరియు ఫీల్డ్ సిబ్బంది సమన్వయం మెరుగుపరచాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి, సబ్ ఇంజినీర్ కుమ్మరికుంట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ పిడిఎస్ బియ్యం రవాణా అడ్డుకట్ట 17 క్వింటాళ్లు సీజ్



**వీణవంక, ఏప్రిల్ 20 ( ప్రజాజ్యోతి ):**వీణవంక మండలంలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ (రేషన్) బియ్యాన్ని పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీలలో భాగంగా ఈ చర్య చేపట్టారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అశోక్ లేలాండ్ వాహనంలో సుమారు 1617 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా బియ్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నారు.అక్రమ రవాణాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఎస్ఐ తిరుపతి తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు ఉద్యమాలు తీవ్రతరం చేస్తాం

**సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట నేడు జరగనున్న ధర్నాను విజయవంతం చేయాలి**




**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి)**కరీంనగర్ జిల్లా రెడ్డి ఐక్యవేదిక ఆధ్వర్యంలో కరీంనగర్ లోని సూర్య నగర్ లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి మరియు ఐక్య వేదిక జిల్లా మీడియా సెల్ కన్వీనర్ జాలి శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు గడిచిన 2023 శాసనసభ ఎన్నికల సమయంలో రెడ్డి సమాజానికి ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు ముఖ్యంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని నిరుపేద రెడ్డిలను విద్య వైద్యం పునరావాసం విదేశీ విద్యాపరంగా ఆదుకుంటామని అప్పటి పిసిసి అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సభల్లో హామీ ఇచ్చారని గుర్తు చేశారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించడం బాధాకరమని అన్నారు రెడ్డి సంఘాల నాయకులు పలుమార్లు ప్రభుత్వ పెద్దలను కలిసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు రెడ్డి కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు రెడ్డి ఐక్యవేదిక జాక్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టనున్నామని తెలిపారు ఇందులో భాగంగా నేడు అనగా ఏప్రిల్ 21 మంగళవారం రోజున సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రెడ్డి బాంధవులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు కాంతాల సత్యనారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి ఐక్యవేదిక యూత్ ప్రధాన కార్యదర్శి కంది శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షులు కర్ర అశోక్ రెడ్డి రెడ్డి సంఘం నాయకులు కర్ర జలపతి రెడ్డి ముసుకు మల్లికార్జున్ రెడ్డి సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



అక్రమ ఇసుక మాఫియాపై పోలీసుల కఠిన చర్య

## ట్రాక్టర్ సీజ్, కేసు నమోదు

**వీణవంక, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):**వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. సాయంత్రం సమయంలో నిర్వహించిన తనిఖీలలో, సరైన అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు.టీఎస్ 02 ఈడబ్ల్యూ 38 27 నంబర్ గల ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు గుర్తించిన పోలీసులు, వెంటనే చర్యలు చేపట్టారు. ఈ వ్యవహారంలో గట్ట ప్రదీప్ (తండ్రి సమ్మయ్య)ను బాధ్యుడిగా గుర్తించి, అతనిపై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై ఆవుల తిరుపతి మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణాపై ఎలాంటి ఉపేక్ష ఉండదని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు.



## ముస్తాబాద్ శివాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్టాపన ఘనంగా నిర్వహణ

**ముస్తాబాద్, ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని శివాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి , ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకారం అందించాలని నాయకులు ఆకాంక్షిస్తూ, గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. భక్తి భావంతో, ఆనందోత్సాహాలతో కొనసాగింది.

## స్నేహబంధానికి నిలువెత్తు నిదర్శనం

**మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి ₹20,500 సహాయం**



**వీణవంక, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి )**
కరీంనగర్ జిల్లా వీణవంక మండలం కోర్కాల్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సిపెల్లి సత్యం అనారోగ్య కారణాలతో మృతి చెందగా, ఆయన మరణం కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులను తీవ్ర శోకసంద్రంలో ముంచేసింది. చిన్న వయసులోనే సత్యం మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని కలిగించింది.

ఈ దుర్ఘటన నేపథ్యంలో మానవత్వం ఇంకా సజీవంగా ఉందని చాటి చెప్పే సంఘటన వెలుగులోకి వచ్చింది. సత్యం చదివిన 1995 1996 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన తోటి మిత్రులు గొప్ప మనసుతో ముందుకు వచ్చి, ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. సత్యం తల్లికి ₹20,500 (ఇరవై వేల ఐదు వందల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా మిత్రులు ఎండీ సాహెబ్ హుస్సేన్, కర్ర కుమార్ రెడ్డి, బొబ్బల రాజీ రెడ్డి భావోద్వేగంగా మాట్లాడుతూ, "సత్యం మా బాల్య స్నేహితుడు, కలిసి చదివిన రోజుల జ్ఞాపకాలు ఎప్పటికీ మరిచిపోలేము, ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేరు, ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబానికి కొంతైనా చేయూత అందించాలని భావించి మా వంతు సహాయం చేశాము" అని తెలిపారు. గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొని మిత్రుల సేవాభావాన్ని ప్రశంసించారు. కష్టకాలంలో తోటి మిత్రులు ముందుకు రావడం సమాజానికి మంచి సందేశం ఇస్తుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, మాజీ వార్డు సభ్యులు కర్ర కుమార్ రెడ్డి, బొబ్బల రాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల కు ఇచ్చిన హామీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి..

**ఎలక్షన్ల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా జీతాలు పెంచాలనీ సర్పంచ్లకు వినతి పత్రాలు..**



**ముత్తారం ఏప్రిల్ 2,0 (ప్రజా జ్యోతి)**మండలంలోని ఓడేడు సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డికి ఆశ వర్కర్లు నరెడ్ల సుజాత, పాల రాజేశ్వరి సోమవారం రోజు గ్రామపంచాయతీ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం గీతాలు పెంచుతామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ల మేనిఫెస్టోలో ఇచ్చిన జీతాలు పెంచాలని నిరంతరం ప్రజల ఆరోగ్యం క్షేమం కోసం పని చేస్తున్నాం కనుక కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సందర్భంలో తమ మేనిఫెస్టోలో ఆశ ఒక్కర్లగా మాకు 18,000 వేతనాన్ని పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశ వర్కర్లకు నెరవేర్చాలని తెలిపారు. ఈ హామీ నీ ప్రభుత్వం దృష్టికి మా జీతాలు పెంపు గురించి తెలియజేశాము అయినప్పటికీ ప్రభుత్వ నుంచి ఎలాంటి స్పందన లేదు ప్రభుత్వం వచ్చి నేటికీ రెండున్నర సంవత్సరాలు దాటుతుంది

## కొండాపూర్‌లో ఏపీ సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**మేడిపల్లి ఏప్రిల్ 20: ప్రజా జ్యోతి**
మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షులు సుధబోయిన గంగారం మాట్లాడుతూ చంద్రబాబు దేశ రాజకీయాల్లో అనుభవజ్ఞుడైన నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చౌడారాపు శ్రీను, ఉపాధ్యక్షులు మిరియాల రాజన్న, ప్రధాన కార్యదర్శి రాణవేణి నరేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగాధరలో సాయిల్ హెల్త్ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం

**రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ గురించి వివరించిన వ్యవసాయాధికారి ఆర్. శ్రీనివాస్.**



**గంగాధర ఏప్రిల్ 20: (ప్రజా జ్యోతి)** గంగాధర మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సాయిల్ హెల్త్ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ వివరాలను మండల వ్యవసాయాధికారి రాచకొండ శ్రీనివాస్ వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు భరోసా రెండవ దశ నిధుల విడుదల లైవ్ స్ట్రీమింగ్ నిర్వహించారు. అగ్రికల్చర్ ఎక్సటెన్షన్ ఆఫీసర్ వెంకటస్వామి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు స్కూటీ నీ ఢీకొట్టడంతో ఒకరు మృతి మరొకరికి గాయాలు



**కోనరావుపేట, ఏప్రిల్.20(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన నాయిని నరహరి, వేములవాడ నుండి స్కూటీపై ఇద్దరు వ్యక్తులు వస్తుండగా నంది కమాన్ వద్ద పెట్రోల్ బంక్ ఎదురుగా యూటర్న్ తీసుకునే సమయంలో అటు నుండి వస్తున్న వేములవాడ డిపోకు చెందిన డీలక్స్ బస్సు అతనిని ఢీ కొట్టింది ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతన్ని స్థానికులు కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య రేణుక, ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణాలపై విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఆదర్శ ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డికి ఘన సన్మానం

**ఎండపల్లి, ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి**

మండలంలోని గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న చందూరి రాజిరెడ్డి విద్యా రంగానికి చేసిన విశిష్ట సేవలు, పాఠశాల అభివృద్ధి, మౌళిక వసతుల కల్పనను గుర్తిస్తూ తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకొని ఎండపల్లి మండలాన్ని రాష్ట్రస్థాయికి తీసుకెళ్లిన విషయం విదితమే ,ఈ సందర్భంగా మండల విద్యాశాఖ తరపున ,మండలంలో పనిచేస్తున్న



ప్రాథమిక ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమక్షంలో చందూరి రాజిరెడ్డి నీ ఘనంగా సత్కరించడం జరిగింది. మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ మాట్లాడుతూ వీరి స్ఫూర్తి దాయక, ప్రేరణాత్మక ఉద్యోగ పయనం,ఇలానే కొనసాగాలని రాబోయే రోజుల్లో జాతీయస్థాయిలో కూడా గుర్తింపు రావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా రాజిరెడ్డి క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు,సమాజ భాగస్వామ్యం ను ప్రత్యేకంగా అభినందించారు.మండలంలోని ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాజిరెడ్డి ఉద్యోగ జీవితం ఆదర్శ ప్రాయంగా, ముందు తరాలకు మార్గదర్శనంగా నిలవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సముద్రాల హరికృష్ణ సన్మాన గ్రహీత చందూరి రాజిరెడ్డి ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల,ప్రధానోపాధ్యాయులు,సి ఆర్ పి,రాజారాణి,పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇచ్చి మోసం వృద్ధ మహిళపై దాడి,
# బంగారు పుస్తెలు దోపిడి

**మొదటి పేజీ తరువాయి**



20042026 ఉదయం సిద్దిపేట ఎల్లమ్మ గుడి వద్ద నిలబడి ఉండగా, హెల్మెట్ ధరించిన ఓ గుర్తుతెలియని వ్యక్తి మోటార్ సైకిల్‌పై వచ్చి "ఎటు వెళ్తున్నారు" అని అడిగాడు. ముస్తాబాద్ వెళ్తానని ఆమె చెప్పగా, తాను కూడా అదే దిశగా వెళ్తున్నానని చెప్పి బండి ఎక్కమని కోరాడు.ఆమె అతని మాటలు నమ్మి బండి ఎక్కింది. ఉదయం 08:00 గంటల సమయంలో వెంకయ్యకుంట గ్రామ శివారుకు చేరుకున్న తర్వాత, ఆ వ్యక్తి బైక్‌ను చెట్ల పొదల్లోకి మళ్లించి కింద పడేశాడు. దీంతో ఆమెకు గాయాలు అయ్యాయి. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడు లాక్కొని అక్కడి నుంచి పరారయ్యాడు.ఈ ఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ సిహెచ్ గణేష్ తెలిపారు.



# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

**కొడిమ్యాల,ఏప్రిల్ 20,(ప్రజాజ్యోతి):** మండలంలోని పూడూర్ గ్రామంలో లబ్ధిదారుడు కవ్వం మధు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా నిరుపేదలకు సొంతింటి కల నెరవేరుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కడారి మల్లేశం, నాయకులు మేనేని రాజనర్సింగరావు,ఏలేటి కమలాకర్ రెడ్డి, ముత్యం శంకర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఏపీ సీఎం చంద్రబాబు జయంతి వేడుకలు,

**ఎండపల్లి, ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాం పల్లి లో ఎండపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయంచూ సదాశివగుప్త ఆధ్వర్యంలో కేకు కట్ చేసి, ప్రయాణికులకు, అభిమానులకు, కేకు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు కార్యక్రమాలు చేశారని ముందు చూపుతో ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ రంగాన్నిప్రత్యేక చొరవతో, హైదరాబాద్ లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారని సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సముద్రాల రమేష్ గుప్తా మండప సత్యనారాయణ అర్ధవెల్లి శంకరయ్య, తెలుగుదేశం పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు,





# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం

**గొల్లపెల్లి ఏప్రిల్ 20 ప్రజాజ్యోతి**

గొల్లపెల్లి మండల కేంద్రం లోని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వాక్యాలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులుగొల్లపల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగిందికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూమాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మా నాయకులు లక్ష్మణ్ కుమార్ మీద చేసిన అనుచిత వాక్యాలను మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన మేము తీవ్రంగా ఖండిస్తున్నాంప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే మా మంత్రి మీద బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారు అన్నారుధర్మపురి నియోజకవర్గం గా ఏర్పడ్డ నాటి నుండి ధర్మపురి కి మీరే ఎమ్మెల్యేగా చీఫ్ విప్ గా మంత్రి గా ప్రాతినిధ్యం వహించారు మీ హయాంలో మీరు ధర్మపురిని ఎందుకు అన్ని విధాలుగా అభివృద్ధి చేయలేకపోయారూఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి సర్పంచులు కాసరపు భవాని అరవింద్ గౌడ్ కొక్కుల జలంధర్ మ్యాక స్వామి కసం రాజశేఖర్ జెల్ల అఖిల అనిల్ మెడిపెల్లి రాంరెడ్డి బుర్ర సుధారాణి భూమయ్య గౌడ్ ఉప సర్పంచులు ముత్యాల స్వామి అశోక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అత్తెన శివయ్య వుటూరి సతీష్మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్ శనిగరపు మల్లేష్ పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ నాయకులు కొండా వెంకటేష్ గౌడ్ చెర్ల గంగయ్య బొంకంటి తిరుపతి చెవులమద్ది గంగాధర్ కంది వెంకటేష్ లగపతి రెడ్డి చెవులమద్ది రమేష్ సాన కొమురయ్యా నల్ల విక్రమ్ రెడ్డి రామన్న మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లు దర్వాజా కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు..

**ముత్తారం ఏప్రిల్ ,20 (ప్రజా జ్యోతి)**మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన అంబటి శంకరయ్య కి మన ప్రియతమ నాయకులు ఐటి శాఖ దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని ఈ సందర్భంగా శంకరయ్య మంత్రి శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. సోమవారం రోజుఇందిరమ్మఇల్లు నిర్మాణ కార్యక్రమంలో భాగంగా నూతన దర్వాజాలు ఎత్తడం జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ కాంగ్రెస్ నాయకులు ఆ కోజ్ .అశోక్ ,సాదా స్వామి పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



**కథలాపూర్, ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి):** చిన్నారుల భవిష్యత్తుకు బాల్య విద్యతో బంగారు బాటలు వేయడమే లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాలు ముందుకు సాగుతున్నాయని ఐసీడీఎస్ సూపర్వైజర్ హైమది బేగం అన్నారు. మండలంలోని తకళ్ళపెల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం చిన్నారుల తల్లిదండ్రుల సమక్షంలో వేడుకలు నిర్వహించారు.గ్రాడ్యుయేషన్‌డే వేడుకలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో బాల్య విద్య పూర్తి చేసుకున్న చిన్నారులకు సర్టిఫికెట్లను అందజేశారు. చిన్నారులను 1వ తరగతిలో ప్రవేశాలకు ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని ఈ సందర్భంగా సర్పంచ్ రాజగంగారం చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సేవే వేడుకగా మార్చిన డా. రఘు




**కోరుట్ల ఏప్రిల్ 20 ప్రజాజ్యోతి**

సమాజానికి సేవ చేయడం ఒక బాధ్యతగా భావించే వ్యక్తులు తగ్గుతున్న ఈ రోజుల్లో, డా. రఘు వినూత్నమైన మార్గాన్ని చూపించారు. తన పుట్టినరోజును వేడుకలుగా కాకుండా సేవా కార్యక్రమంగా మార్చి, సమాజానికి ఒక ఆదర్శంగా నిలిచారు. కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంటర్మీడియట్ టాపర్లకు స్కాలర్‌షిప్‌లు అందజేసి, విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పాటునందించారు.

**- విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం**

ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి వారికి స్కాలర్‌షిప్‌లు అందజేయడం జరిగింది. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, విద్యార్థుల కృషిని గౌరవిస్తూ, వారికి మరింత ప్రేరణనిచ్చే చర్యగా నిలిచింది.-

**సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానన్న సంకల్పం**

ఈ సందర్భంగా డా. రఘు మాట్లాడుతూ, సమాజానికి అవసరమైన చోట సహాయం అందించడం నా బాధ్యత. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాను అని తెలిపారు . ప్రశంసల వెల్లువ

కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని డా. రఘు సేవా భావాన్ని కొనియాడారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని వారు అభిప్రాయపడ్డారు.స్ఫూర్తిదాయక వ్యక్తిత్వం సమాజానికి మార్గదర్శిడా. రఘు చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.వ్యక్తిగత వేడుకలను కూడా సమాజ సేవగా మలచడం ద్వారా, ఆయన ఒక కొత్త మార్గాన్ని చూపిస్తున్నారు.